క్లుప్తంగా

జపానంద సేవలు ప్రశంసనీయం



నూతన అతిథి గృహాన్ని ప్రారంభిస్తున్న ఐజీ రవికాంతేగౌడ

పావగడ: స్థానిక స్వామి వివేకానంద గ్రామీణ సంఘటిత ఆస్పత్రి నిర్వాహకులు స్వామి జపానంద ఆరోగ్య, ఆధ్యాత్మిక, సామాజిక సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర ఐజీపీ డా బీ ఆర్ రవి కాంతేగౌడ ప్రశంసించారు. స్థానిక స్వామి వివేకానంద ఆస్పత్రిని ఆయన సోమవారం సందర్శించారు. అనంతరం ఆస్పత్రిలో నిర్మించిన నూతన వైద్యుల అతిథి గృహాన్ని ఆయన ప్రారంభించారు. ఆస్పత్రిలోని అన్ని వైద్య విభాగాలను పరిశీలించారు. పశు గ్రాస కేంద్రాన్ని పరిశీలించి రైతులకు పశు గ్రాసాన్ని అందచేశారు. కార్యక్రమంలో ఎస్పీ కేవీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులు



ఓటేశామని సిరా గుర్తు చూపుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు

హిందూపురం: నియోజకవర్గంలో నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోందని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, జేసీ అభిషేక్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. హిందూపురం వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1947 ఓట్లు ఉన్నాయని, ఆదివారం 273 ఓట్లు పోల్ కాగా సోమవారం 332 ఓట్లు పోల్ అయ్యాయన్నారు.

పెనుకొండ: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో ఈశ్వరమ్మ వర్ధంతి



ఈశ్వరమ్మ, సత్యసాయి చిత్రపటాలతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

హిందూపురం: శ్రీసత్యసాయి సేవా సమితి హిందూపురం ఆధ్వర్యంలో బాలవికాస్ విద్యార్థులు, సమితి సభ్యులచే సోమవారం ర్యాలీ చేపట్టారు. భగవాన్ సత్యసాయిబాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా బాలవికాస్ దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక పాండురంగనగర్‌లోని సాయి సదన్‌లో బాలవికాస్ పిల్లలచే సందేశాత్మక , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

టీడీపీకి ఇవే చివరి ఎన్నికలు



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ,ఈరలక్కప్ప



ప్రచారంలో పాల్గొన్న శాంతమ్మ,ఈరలక్కప్ప , ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

- వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావడం ఖాయం
- చంద్రబాబు మాటలు ప్రజలు నమ్మొద్దు
- ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

మడకశిర: 'రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ గాలి వీస్తోంది. టీడీపీకి ఇవే చివరి ఎన్నికలు కాబోతున్నాయి' అని హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం తథ్యమని తెలిపారు. రెండోసారి వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. సోమవారం పట్టణంలోని 4, 7వ వార్డుల్లో వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమాభివృద్ధిని వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు వారు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత కొల్లాపురమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా శాంతమ్మ, ఈరలక్కప్ప ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజలు వారిపై పూల వర్షం కురిపించారు.

వైఎస్సార్‌సీపీ గాలిలో టీడీపీ కొట్టుకుపోతుంది

ఈ సందర్భంగా శాంతమ్మ, ఈరలక్కప్ప మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ గాలిలో టీడీపీ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. బీజేపీ, జనసేన అడ్రస్‌లు కూడా గల్లంతు కావడం తథ్యమన్నారు. వైఎస్ జగన్‌ను గెలిపించడానికి ప్రజలు ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారని తెలిపారు. వారి ఉత్సాహం చూస్తుంటే 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. ఎన్నికల్లో గెలవడానికి టీడీపీ అధినేత చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అబద్ధాలతో అధికారంలోకి రావడానికి చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వైఎస్ జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. చంద్రబాబుకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు రద్దు కావడం ఖాయమన్నారు. ప్రజలు పేదల ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. ఎన్నికల్లో చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. టీడీపీకి ఇవే చివరి ఎన్నికలన్నారు. చంద్రబాబును చిత్తుగా ఓడించి వైఎస్ జగన్‌కు పట్టం కట్టాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ , మాజీ మంత్రి నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, డైరెక్టర్లు రామకృష్ణ, శాలిని, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు నరసింహారెడ్డి, సురంగల శ్రీనివాస్, సురంగల నాగరాజు, రాజేష్, కౌన్సిలర్లు నాగేంద్ర, సతీష్‌రెడ్డి, మేఘన రమేష్, సుధాకర్‌నాయక్, అంజన్, అన్సర్, దాసన్న, జయరాజ్, పార్వతమ్మ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులతో సమావేశం

మడకశిర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు న్యాయవాదులు అండగా ఉండాలని ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప కోరారు. వారు సోమవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో సమావేశమయ్యారు. లా నేస్తం పథకం ద్వారా యువ న్యాయవాదులను సీఎం జగన్ ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషిచేస్తామన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



మెటీరియల్ పంపిణీ చేస్తున్న అనంతరాజు

రొళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి సాధ్యమని తాలూకా ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని అగళి రోడ్డులో ప్రచార మెటీరియల్‌ను వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మ గెలుపునకు కృషి చేయాలన్నారు.

గెలుపునకు కృషి చేయండి



రత్నగిరిలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి తనయుడు రమేష్‌బాబు

రొళ్ల: సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మ విజయానికి కృషి చేయాలని ఎంపీ అభ్యర్థి శాంతమ్మ తనయుడు రమేష్‌బాబు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో విశ్రాంతి భవనంలో పార్టీకి చెందిన బోయ కులస్తులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. రాజవంశీకుడు రంగప్పరాజు (దొర), తాలూకా జేసీఎస్ బూత్ ఇన్‌చార్జ్ నాగేంద్ర, ఎంపీటీసీ జగదీష్, వైస్ సర్పంచ్ నాగరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు గంగప్ప, శివగంగా, సురేష్, నవీన్, గురుప్రసాద్, పుట్టన్న, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొరపాట్లకు తావివ్వొద్దు



మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి అభిషేక్‌కుమార్

హిందూపురం టౌన్: పోలింగ్ రోజున ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారు. సోమవారం స్థానిక కొట్నూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పీఓ, ఓపీఓలకు ఈవీఎంలు, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల నిమయ నిబంధనలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈవీఎం పనిచేసే తీరుపై అధికారులకు మాస్టర్ ట్రైనర్లు డెమో ద్వారా అవగాహన కల్పించారు. జేసీ మాట్లాడుతూ ఎన్నికల సిబ్బంది 12న రిపోర్ట్ చేయాలని, 13న పోలింగ్‌లో పాల్గొనాలని సూచించారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోండి

పెనుకొండ: ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్‌ను ఈ నెల 7, 8 తేదీల్లో వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపూర్వ భరత్ తెలిపారు. పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చని సూచించారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

- సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్



ఖైదీలతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్

హిందూపురం అర్బన్: ఖైదీలు జైలు నుంచి బయటకు వెళ్లిన తరువాత సత్ప్రవర్తనతో మెలగాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్ జైలును న్యాయమూర్తి ఆయన తనిఖీ చేశారు. జైలులో ఉన్న ఖైదీలతో ఏఏ కేసుల్లో జైలుకు వచ్చారు. తదితర వివరాలను అడిగి తెలుసుకొన్నారు. జడ్జి వెంట జైలు అధికారి అంజీనాయక్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు పార్వతి, జ్ఞానేష్, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులున్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి



పాత చామలపల్లిలో ప్రజలతో మాట్లాడుతున్న డీఎస్పీ కంజాక్షన్

హిందూపురం అర్బన్: ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ కంజాక్షన్ ప్రజలకు సూచించారు. హిందూపురం నియోజకవర్గ పరిధిలోని శ్రీకంఠపురం, లేపాక్షి మండలం కొండూరు, చిలమత్తూరు మండలం పాతచామలపల్లి గ్రామాల్లో ప్రజలను కలిపి పలు సూచనలు, సలహాలిచ్చారు. సీఐ ఈరన్న, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే



వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక



అభివాదం చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, చిత్రంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ తదితరులు

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్

హిందూపురం: మరో నెలరోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్.దీపిక, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ అన్నారు. సోమవారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని డీబీ కాలనీ, శ్రీకంఠాపురం, అరుంధతీనగర్, 9వ వార్డు శ్రీ కంఠపురం సర్కిల్, సుంకలమ్మ గుడి వీధి, పులిమితి రోడ్డు,10వ వార్డు ఆంజనేయ స్వామి గుడి లైన్, డీఆర్ కాలనీ, లక్ష్మీపురం, కోటిపి రైల్వేస్టేషన్ రోడ్డు, 11వ వార్డు ఫస్ట్ మోడల్, 12వ వార్డు సెకండ్ మోడల్ కాలనీల్లో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 15, 16వ వార్డులోనూ సోమవారం రాత్రి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్.దీపిక మాట్లాడుతూ మీ ఇంటి ఆడబిడ్డగా మీకు అందుబాటులో ఉంటా.. ఏ కష్టం వచ్చినా నేరుగా తనను కలిసి చెప్పుకోవచ్చన్నారు. పీఏలు, మధ్యవర్తులు ఎవరూ ఉండరన్నారు. సీఎం జగన్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చారన్నారు. మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టంకడితే మరింత మంచి చేస్తారన్నారు. హిందూపురంలో 40 ఏళ్లు టీడీపీ ఎమ్మెల్యేలే ఉన్నా చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపుతామన్నారు. ముస్లింల రిజర్వేషన్‌ను రద్దు చేయడానికి బీజేపీ యత్నిస్తోందని, అలాంటి వారికి మద్దతిస్తున్న టీడీపీ, జనసేన పార్టీలకు కూడా ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు లక్ష్మీనారాయణ, జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్లు బలరాంరెడ్డి జబీవుల్లా, కౌన్సిలర్ షాజియా, 16వ వార్డ్ ఇన్‌చార్జ్ ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

శ్రీకంఠపురం ప్రచారంలో భాగంగా 8 వార్డు కౌన్సిలర్ గిరిష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అంజి, కదిరప్ప, హనుమంతు, సింహాద్రి, లక్ష్మప్ప, మూర్తి, నరసింహమూర్తి లోకేశ్, ఈశ్వర్, పోతన్న, శీన, రామకృష్ణ, రామంజి తదితరులకు కండువా వేసి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



దేవరాజును వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న అనంతరాజు



ఏఆర్ రొప్పంలో పార్టీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ నాయకులు



మడకశిర: పార్టీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి



రొళ్ల: మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడు సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు



గుడిబండ: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీపీ రాధమ్మ

మడకశిరరూరల్: మండల పరిధిలోని ఏఆర్ రొప్పం గ్రామానికి చెందిన గోవిందప్ప, నంజుండప్ప, రామాంజప్ప, ఓబులేసు, సుబ్రమణ్యం, మణికంఠ, బీరలింగప్పతో పాటు 10 కుటుంబాలు టీడీపీని వీడి సోమవారం సర్పంచ్ గీత సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి సర్పంచ్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మలను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

అగళి: మండల పరిధిలోని రామపురంలో సోమవారం వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు సమక్షంలో టీడీపీకి చెందిన దేవరాజు వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ గగన , మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండల పరిధిలోని మరువపల్లి, భీమరాయనపల్లి గ్రామాలకు చెందిన 10 కుటుంబాలు టీడీపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి సోమవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. రామాంజినేయులు, నాగన్న, వెంకటేష్, ప్రభాకర్, కిశోర్‌కుమార్, కుమార్ కాంగ్రెస్ పార్టీ నుంచి, టీడీపీ నుంచి హరిక్రిష్ణ, నాగరాజు, హనుమంతు, ఓబుళేసు పార్టీలోకి చేరారు. అలాగే చెరువు ఆయకట్టు సంఘం మాజీ అధ్యక్షుడు మల్లేశప్ప గోవర్ధన్‌రెడ్డిని కలిసి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని తెలిపారు.మండల కన్వీనర్ రామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సరోజమ్మ, నాయకులు నారాయస్వామి, దీవాకర్, రుద్రప్ప, శేషాద్రీ, రఘుపతి, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: మండల పరిధిలోని హెచ్‌ఎం పల్లి గ్రామంలో సోమవారం మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడు సమక్షంలో కాంగ్రెస్, టీడీపీ పార్టీల నుంచి సుమారు 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. అద్దురప్ప గారి రంగనాథ్, జీటీఆర్ గంగన్న, కెంచప్ప గారి రంగన్న, బసప్ప గారి గోవిందప్ప, నరసింహప్ప, మాజీ మెంబర్ రాజన్న, తిమ్మప్ప, డ్రైవర్ లక్ష్మీ, నాగరాజు, దేవరాజు, కదురప్ప, హనుమంతరాయ, సిద్ధమ్మ, చిగుమల్లక్క, ఈరమ్మ, లక్కమ్మ, జయమ్మ, రత్నమ్మ తదితరులు కాంగ్రెస్, టీడీపీ పార్టీ నుంచి ఆపార్టీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగేగౌడు, మాజీ మండల కన్వీనర్ శివ ప్రసాద్, వైస్ ఎంపీపీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: మండల పరిధిలోని గుడ్డదహళ్లికి చెందిన టీడీపీ నాయకులు దాదాపు 15 కుటుంబాలు గుడిబండ సర్పంచ్ కరుణాకర్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఎంపీపీ రాధమ్మ, మండల కన్వీనర్ యంజారేగౌడ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ శివకుమార్, ఉప సర్పంచ్ మంజునాథ్, మాజీ సర్పంచ్ రామిరెడ్డి, మాజీ వార్డు మెంబర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

హిందూపురం డివిజన్

9912220723, 9705346587

9010200238, 9912220726

జోరుగా... హుషారుగా...



కోడూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



అమరాపురం: బసవనపల్లిలో ప్రచారం చేస్తున్న రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాంతరాజు



గుడిబండ: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ రంగస్వామి, వైఎస్సార్‌సీపీ పార్టీ శ్రేణులు

- గ్రామాల్లో విస్తృతంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

చిలమత్తూరు: మండలంలోని చిలమత్తూరు, వీరాపురం దేమకేతేపల్లి, శెట్టిపల్లి,మొరసలపల్లి, పలగలపల్లి, కోడూరు, టేకులోడు, సోమఘట్ట, కొడికొండ, దిగువపల్లితండా, చాగలేరు పంచాయతీల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేశారు. ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, ఎంపీటీసీలు జగన్మోహన్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, ఆదినారాయణ, వైస్ ఎంపీపీ అంజలీదేవి, మంజునాథ్‌రెడ్డి, టి. కవిత, సర్పంచ్‌లు తిరుమలేష్, మురళి, సంధ్య, లక్ష్మీపతిరెడ్డి, జయశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: సంక్షేమ పథకాలు కొనసాగలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి వాగేష్, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క తెలిపారు. సోమవారం మండలంలోని బసవనపల్లి, అమరాపురం, హేమావతి, కె.శివరం, వలస. నిద్రగట్ట తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మడకశిరరూరల్: మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ,ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మల గెలుపునకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

లేపాక్షి: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, సర్పంచులు ఆదినారాయణ, అశ్వర్థనారాయణ, మంజునాథ్, ఎంపీటీసీ సభ్యులు అశ్వర్థప్ప, నాగజ్యోతి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: మండల పరిధిలోని చౌళూరు పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాభివృద్ధిని వివరించి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దీపిక, శాంతమ్మలను గెలిపించాలని కోరారు. ఎంపీపీ రత్నమ్మ, సర్పంచ్ నంజప్ప, మాజీ సర్పంచ్ రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు లోకేరెడ్డి, నాగరాజు, గంగాధర్, ప్రకాష్, సూరి, వాసు తదితరులు పాల్గొన్నారు.

అగళి: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ రేణుక, మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్లు మహేంద్రప్ప,శివన్న, తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: మండల పరిధిలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థించారు. తాళికెర సర్పంచ్ రంగస్వామి , నాయకులు రవి, సురేష్, గోవిందరాజు, మంజమ్మ, లీలావతి తదితరులు పాల్గొన్నారు.



అగళిలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఎన్నికల ప్రచారం



కదిరేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న మహిళలు



లేపాక్షిలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి



చౌళూరులో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి